ఓ. చంద్రశేఖర రెడ్డి

మనభాష

మన భాష

–డి. చంద్రశేఖర రెడ్డి

Publications
2001

mana bhaasha
(A collection of essays on the structure of Telugu Language)
Dr. D.Chandrasekhara Reddy
© *Author*
First Published: December, 2001

Typesetting & Cover Design:
Vivid Design Ventures
&: 040-658 8819

Printed at:
Akruthi Offset Printers
&: 040-766 4525

For Copies

l **Media House Publications**
1-9-289/4, Behind Post Office
Vidyanagar, Hyderabad - 500 044.
&: 760 7307.

l **Visaalaandhra Book House**
All Branches

Price: **Rs. 100**

అంకితం

కీ।। శే।। నాగారెడ్డి హరిశేషా రెడ్డి
గారికీ



కీ।। శే।। మెట్టు సుందరరామి రెడ్డి
గారికీ

ఋణం తీర్చలేనిది, ప్రేమ మరువలేనిది

అంకితం

మీ
ఋణం తీర్చలేనిది, ప్రేమ మరువలేనిది

కీ॥ శే॥ నాగారెడ్డి హరిశేషా రెడ్డి
గారికీ



కీ॥ శే॥ మెట్టు సుందరరామి రెడ్డి
గారికీ

విషయసూచిక

1. ఇది వచనయుగం 13
2. రాతలో దొర్లే పొరపాట్లు 15
3. ఋఋూలు 17
4. అచ్చుతో ఎందుకు రాయాలి 19
5. ఏది తెలుగు - ఏది సంస్కృతం 21
6. విసర్గ ఎక్కడ వాడాలి 23
7. సున్నా ఎక్కడ 25
8. తద్భవాలా - తత్సమాలా 27
9. ఎక్కడ అల్పప్రాణం - ఎక్కడ మహాప్రాణం 29
10. 'మహాప్రాణా'లు తారుమారు చేయవద్దు 31
11. ట కాదు ఠ 33
12. 'ఠ'కారం కాదు... 'ట'కారమే! 35
13. అక్షరాలు తారుమారయితే 37
14. శషలు తెలుగులో లేవు 39
15. మన పేర్లు 41
16. తత్సమాలు ఏర్పడే పద్ధతి 43
17. పేరులోనే ఉంది పెన్నిధి 45
18. పదాది సంయుక్తాలు 47
19. రకారానికి లోపం ఎక్కడ 49
20. భాషల పరస్పర ప్రభావం 51
21. ఇంగ్లీషు మాటలు-కొన్ని సంగతులు 53
22. ఇంగ్లీషు పేర్లేనా 55
23. పేర్లు - కథా కమామిషూ 57
24. పేర్లకు అనువాదాలా 59
25. పరాయి పేర్లు 61
26. పరభాషలపై మోజు మాతృభాషకు చేటు 63
27. హలంతాలా? అజంతాలా? 65
28. మరికొన్ని ఇంగ్లీషు మాటలు 67
29. పదజాలం 69
30. క్రియా? నామవాచకమా?-1 71
31. క్రియా? నామవాచకమా?-2 73
32. క్రియా? నామవాచకమా?-3 75
33. క్రియా? నామవాచకమా?-4 77
34. క్రియా? నామవాచకమా?-5 79
35. భావార్థక నామాలు 81
36. దు - ప్రత్యయం 83
37. పు- ప్రత్యయం 85
38. త - ప్రత్యయం 87
39. ఇక - ప్రత్యయం 90
40. క - ప్రత్యయం 92
41. అ, అకం - ప్రత్యయాలు 94
42. ఇ - ప్రత్యయం 96
43. మాపకం - మారకం 98
44. దిద్దుబాటు - మెచ్చుకోలు 100
45. ఉంకువ - ఈవి - అరువు 102
46. మరికొన్ని కృత్ప్రత్యయాలు 104
47. భిన్నప్రత్యయాలు - భిన్నార్థాలు 106
48. తద్ధితనామాలు 108

49. త్వార్థ, స్వార్థ ప్రత్యయాలు 110
50. మతుబర్థక ప్రత్యయాలు 112
51. అభావాది అర్థాలు 114
52. అరువు ప్రత్యయాలు 116
53. అపత్యార్థక ప్రత్యయాలు 118
54. శైవ వైష్ణవాదులు 120
55. పాయసం - దేశీయం - సనాతనం 122
56. దైనికం - ఐహికం 124
57. మహిమ - రాజ్యం 126
58. జాడ్యాదులు 128
59. మమత - మమత్వం 130
60. అహంకారం - అహంభావం 132
61. స్నాతకం - శతకం 134
62. ప్రాచీనం - వాఙ్మయం 136
63. ద్వీపకల్పం - నామధేయం 138
64. జాతీయాకరణం 140
65. బుద్ధిమంతుడు 142
66. ధన్వి - రూప్యం 144
67. తర తమ ప్రత్యయాలు 146
68. సంస్కృత సంఖ్యా వాచకాలు 148
69. వింశతి నుండి మహాభూరి దాకా 150
70. సంకేతాలు 152
71. స్త్రీ ప్రత్యయాలు 154
72. ఉపసర్గలు 156
73. పరాకాష్ఠ - అపవాదం 158
74. సంకోచం - సంకలనం 160
75. అనుక్షణం - అనూరాధ 162
76. కవివతంసుడు - అవమానం 164
77. నిరశనం - నిరసనం, నిర్దిష్టం - నిర్దుష్టం 166
78. దుర్యోధన - దుశ్శాసనులు 168
79. విచక్షణ - విచారణ 170
80. వినియోగం - విమర్శ 172
81. విగ్రహం - వివాహం 175
82. ఆచంద్ర తారార్కం 177
83. ఆశ్రమం - ఆగ్రహం 179
84. నిపుణుడు - నిదానం 181
85. అధికారం - అధిష్ఠానం 184
86. అతిక్రమం - అతిపరిచయం 186
87. అతిరథుడు - అతివాదం 188
88. స్వాగతం - సురభి 191
89. ఉత్తరం - ఉదాసీనం 193
90. ఉత్కంఠ - ఉద్ధరణ 195
91. ఉద్దేశం - ఉద్దేశ్యం 197
92. ఉత్పత్తి - ఉద్యోగం 199
93. అభ్యాగతుడు - అభిసారిక 201
94. అభిజ్ఞుడు - అభిజ్ఞానం 204
95. అభినవం - అభిమానం 206
96. ప్రతిబింబం - ప్రత్యాహారం 209
97. ప్రతిషేధం - ప్రతికూలం 211
98. ప్రతిధ్వని - ప్రతిభ 213
99. పరిపాలన - పరిమళం 215
100. ఉపాసన - ఉపేంద్రుడు 217

పరిచయం

తెలుగు మన భాష. అది మన భాష కాబట్టి మనకు తెలిసే ఉంటుంది. బాగా తెలుసు కాబట్టి ఇంకా తెలుసుకోవలసిన పనిలేదు. మన భాషను గురించి పూర్తిగా విశదంగా తెలుసుకోవాలంటే సమగ్ర నిఘంటువులేదు. సువిస్తృత వ్యాకరణ గ్రంథం లేదు. వాటిని సిద్ధం చేసుకోవాలన్న ఆకాంక్ష అప్పుడప్పుడూ పుడుతుంది. కాని మన ఆరంభ శూరత్వంవల్ల ఆ భావం, శ్రద్ధా ఎంతో కాలం నిలవవు. మనవి విశాలహృదయాలు. కాబట్టి మనవి కాని వాటిమీద మనకు భక్తి తాత్పర్యాలు హెచ్చు. మనదే అయిన భాషమీద అతిపరిచయకారణంగా నిరాదరణ, అవజ్ఞ. తెలుగుజాతి భిన్నప్రాంతాల్లో, దేశాల్లో విభక్తమై ఉందికాబట్టి మనకు ఏకసూత్రత కుదరదు. అన్యభాషల వాళ్ళు మనల్ని అవమానిస్తున్నారనుకొన్నప్పుడు, మనమీద పెత్తనం చేస్తున్నారను కొన్నప్పుడు తెలుగుతేజం చూపాలనిపించి విశాలాంధ్ర కాకపోయినా ఆంధ్రప్రదేశాన్ని సాధించాం. అంతటితో మన రాజకీయావసరాలు తీరాయి. ఈ కాలంలో మనిషి రాజకీయ పశువని ఇంగ్లీషువాడు చెప్పి, బోధపరిచి పోయాడు. మనకామాట నచ్చింది కాబట్టి రాజకీయా లకు మాత్రం తెలుగును పరిమితంచేసి అప్పుడప్పుడు మనం తెలుగువాళ్ళమని చెప్పుకుంటూ తెలుగుభాషను, అది ప్రతిఫలించే, ప్రతిబింబించే తెలుగు సంస్కృతిని ఆదరించటానికి ఏదో కొన్ని పదవులు, కొందరికి ఉపాధి సౌకర్యాలూ కల్పించి చేతులు దులుపుకుంటాం లేదా కడుక్కొని తుడుచుకుంటాం. ఇదే తెలుగుదనం. ఇది మనజాతి సాధారణ లక్షణం.

మన సంఖ్యాబలం తెగ పెరిగిపోతున్నది. ముక్కోటి ఆంధ్రులు, ఎనిమిదికోట్ల మందైనారు. ప్రభుత్వంవారి లెక్కల ప్రకారం మనలో సగం మందికి పైగా అక్షరాస్యులున్నారు. మనదేమో స్వర్ణాంధ్రదేశం కాబోతూ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నది. మన సంగతి ఖండాంతరాల్లో మోగిపోతున్నది. అయినా అన్ని తెలుగు పత్రికలకూ కలిసి పది లక్షల మంది చందాదారులు లేరు. ఇది దినపత్రికల విషయం. తెలుగుభాషకంటూ ప్రత్యేక పత్రికలు లేవు. సాహిత్యాన్ని ప్రచారం చేసే పత్రికలు స్థాపిస్తుంటాం – సాధ్యమైనంత త్వరలో అవి మూతపడేందుకు తోడ్ప డతాం. ఇలాంటి దేశంలో, కాలంలో, జాతిలో కొంతమంది అమాయకులు మన భాషను గురించి, సాహిత్యాన్ని గురించి తమకు తెలిసిన విషయాలనూ కనీసం యువతీ యువకులైనా తెలుసుకోవటం మంచిదనిపించిన విశేషాలనూ, పత్రికా ముఖంగానో, పుస్తక రూపంలోనో ప్రచురిస్తున్నారు– ఆత్మతృప్తికోసం, భాషాభిమానం చంపుకోలేక. అటువంటి మరో ప్రయత్నమే 'మన భాష' అనే శీర్షికతో వార్తాపత్రిక 'వార్త'లో ధారావాహికంగా డాక్టర్ డి.చంద్రశేఖరరెడ్డి రాసిన వ్యాసపరంపర. బహుకాలం అధ్యాపన వృత్తిలో ఉండడమేగాక పరిశోధన ప్రవృత్తిగా కూడా ఉన్న వాడు కాబట్టి మన భాషను గురించి మనవాళ్లకు సాధ్యమైనంత సూటిగా తెలియ జెప్పాలని ఆరాటపడ్డాడు – పడుతున్నాడు.

మనకు సాంప్రదాయకంగా అందుబాటులో ఉన్న వ్యాకరణ గ్రంథాలు సూత్ర పద్ధతిలో రాసినవి. ఆధునిక భాషాశాస్త్రజ్ఞులు రాసినవి బీజగణితంలో రేఖా గణితాదులు కలిపి రాసినవి. వాటిని చదివి మన భాషను గురించి దాని లక్షణాలను గురించి తెలుసుకోవాలంటే తరగతి

గదుల్లో కూర్చొని గురుముఖతః అధ్యయనం చెయ్యక తప్పదు. అందుకు కావలసిన విశ్రాంతి, అర్హత, వయోధర్మం వగైరాలు అందరికీ ఉండవు. మన నిఘంటువులు ఒక పట్టాన దొరకవు. దొరికే వాటిని కొనటానికి చాలామందికి (ఆర్థిక) శక్తి చాలదు. సాధ్యమైనంత ఎక్కువ మందికి అందుబాటులో ఉంచగలిగినవి వార్తాపత్రికల్లో ధారావాహికంగా వెలువరించగలవే. ఈ వాస్తవం తెలిసిన డాక్టర్ చంద్రశేఖరరెడ్డి ఆ విధంగా వెలువరించిన వ్యాసపరంపరకు ఈ విధంగా గ్రంథ రూపమిచ్చి భాషాభిమానమున్న కొద్దిమంది తెలుగువాళ్ళకైనా సేవచేసిన పుణ్యం పొందాలని తాపత్రయపడుతున్నాడు. ఈ ప్రయత్నాన్ని అభినందించాలి. మన భాషను గురించి మనవాడు మనకు వివరించటం, మనం చదివి లాభపడటం రెండూ హర్షించవలసిన విషయాలే.

తెలుగు రాయటంలో, ఉచ్చరించటంలో సాధారణంగా కనిపిస్తున్న లోపాలను పేర్కొని వాటిని సరిదిద్దటంతో రచన ఆరంభమవుతుంది. ఒత్తు లెక్కడున్నవో తేలక బాధపడే వాళ్ళు మనలో చాలామంది ఉన్నారు. సంధులెలా చేస్తే సరిగా ఉంటుందో తెలుసుకోవటం మంచిది. మన భాషమీద అన్యభాషల ప్రభావం ఏ మేరకు మార్పులు తెచ్చిందో తెలియటం మెరుగు. ఒకే పదం విశేష్యంగా క్రియగా విశేషణంగా ఉన్న సందర్భాలనేకం. అవేమిటో తెలియటం అవసరం. మాటలకున్న అర్థాల్లో ఎన్నో విధాల మార్పులు వస్తుంటాయి. స్థూలంగానైనా వాటిని గమనించక తప్పదు. పర్యాయపదాలనిపించేవి కొన్ని అయితే నానార్థాల్లో వినిపించేవి మరికొన్ని. వాటిని గుర్తించటం అవసరం. ఇవన్నీ ఒక ఎత్తయితే సంస్కృతం నుంచి తెలుగులోకి పెద్ద మార్పు ల్లేకుండా వచ్చి చేరిన మాటల గురించి చేసిన విశ్లేషణ మరోఎత్తు. ఏ ఉపసర్గ చేరినప్పుడు ఏ ధాతురూపానికి ఏ అర్థవిశేషం వస్తుందో రచయిత చాలా విపులంగా వివరించాడు. సంస్కృత తద్ధిత ప్రత్యయాలనూ, రూపాలనూ విశదీకరించాడు. ఈ వివరాలకోసం నిఘంటు వ్యాకరణాలను గాలించవలసివస్తుంది. పాఠకులకు ఆ శ్రమ తప్పించటానికి చంద్రశేఖరరెడ్డిగారు తాము పరిశ్రమించారు. రచనా ధోరణి చూస్తుంటే కృత్ప్రత్యయాదులనూ, ఇతర వ్యాకరణాంశా లనూ విశదీకరిస్తూ మరో గ్రంథం వెలువరించబోతున్నట్లుంది. అలాగే జరుగుగాక!

గ్రంథంలోని అన్ని అంశాలనూ ప్రస్తావించటం పరిచయోద్దేశం కాదు. స్థాలీపులాకంగా రచనలోని విలక్షణతనూ, ప్రయోజనాన్నీ ప్రస్తావించింది రచయిత పాండితీ పరిశ్రమలను పాఠకుల దృష్టికి తేవటానికే. ఇంత మంచి రచనను పరిచయం చేసే అవకాశం నాకు కల్పించి నందుకు రచయితకు నేను రుణపడ్డాను. మనభాష విశ్వరూపాన్ని ప్రదర్శించేందుకు మరో గ్రంథం త్వరలో వెలువడుతుందని ఆశిస్తూ, వెలువరించమని అర్థిస్తూ, భాషాపరిజ్ఞాన సాధనలో ఈ రచన చాలా ఉపకారకమని పాఠకులకు తెలియబరుస్తున్నాను. భాషాభిమానులు ఈ గ్రంథాన్ని సమాదరిస్తారని ఆకాంక్షిస్తున్నాను.

–బూదరాజు రాధాకృష్ణ

నిరంతర ప్రవాహం భాష

మానవ విజ్ఞానం బహుముఖంగా అనంతంగా విస్తరిస్తూ ఉంది. ఈ విజ్ఞాన విస్తరణకు వాహిక భాష. ఎంత సాంకేతికాభివృద్ధి జరిగినా, ఎన్ని యంత్రాలు వచ్చినా భాష ఉపయోగం పెరిగేదే కాని తరిగేది కాదు. భాషాభివృద్ధికి ఎటువంటి అడ్డంకులూ ఉండవు. భాష దినదిన ప్రవర్ధమానం. భాషా స్వభావం గురించీ, భాషా నిర్మాణం గురించీ ఎంతో పరిశోధన జరిగింది. ప్రపంచంలో అనేక భాషలకు వ్యాకరణాలు వచ్చాయి. సంస్కృత భాషకు పాణిని రచించిన అష్టాధ్యాయి అన్న వ్యాకరణం అసమానమైనదిగా ప్రపంచ భాషా శాస్త్రవేత్తలు వేనోళ్ళ కొనియాడుతున్నారు. ఏ భాషకైనా సమగ్రమైన నిర్దుష్టమైన, నిర్దిష్టమైన వ్యాకరణ రచన ఒక ఆదర్శమే. భాష కాల పరిణామంలో పొందిన అభివృద్ధినీ, మార్పులనూ విశ్లేషిస్తూ నిరంతరంగా వ్యాకరణరచన కూడా కొనసాగుతూ ఉండాలి. వ్యాకరణం కంటే కూడా క్షణక్షణ పరిణామాలకు లోనయ్యేది నిఘంటువు. మన విజ్ఞానం పెరిగేకొద్దీ నిఘంటువులో కొత్త మాటలు వచ్చి చేరుతూ ఉంటాయి. మన భాషలో ఉన్న పదజాలంతోనే చిరుమార్పులతో కొత్త పదాలను సృష్టించుకోవచ్చు. పదాల కూర్పుతో, మార్పులతో కొత్త భావాలను ప్రకటించవచ్చు. అవసరమైనప్పుడు అరువు తెచ్చుకోవచ్చు. ప్రతిభాషలోనూ పెరుగుదలకు విస్తృతమైన అవకాశం ఉంటుంది.

మన భాషకు ఏడెనిమిది వందల సంవత్సరాల నుండి లిఖిత వ్యాకరణాలున్నాయి. గత శతాబ్దం వరకు కంఠస్థం చేయడానికి అనుగుణంగా పద్యాలలో వ్యాకరణాలను రచిస్తే గత శతాబ్దం నుండి వచనంలో సూత్ర వ్యాకరణాల రచన ప్రారంభమయింది. అయితే ఈ వ్యాకరణాలలో ఎక్కువ భాగం మన కావ్య భాషను వర్ణించేవి. వాడుక భాషను వర్ణించేవి కావు. గత శతాబ్దం వరకు మన నిఘంటువులు కూడా పద్య రూపంలోనే ఉండేవి. ఇవి పర్యాయ పద నిఘంటువులు. అర్థ వివరణ వీటిలో ఉండదు. ఈ నిఘంటువుల పరిమాణం కూడా పరిమిత మయిందే. గత శతాబ్దంలో అకారాది క్రమంతో అర్థ వివరణాత్మకమయిన వచన నిఘంటువులు ప్రారంభమయ్యాయి.

తెలుగు భాషకు అటు కావ్యభాషకు కాని, ఇటు వాడుక భాషకు గాని లిఖిత రూపంలో ఒక సమగ్ర వ్యాకరణం కాని, ఒక సమగ్ర నిఘంటువు కాని లేవు. కిందటి శతాబ్దం చివరి పాదంలో మహామహుల ఉద్యమాల ఫలితంగా వాడుకభాష రచనా

భాషగా రూపొందింది. ఆధునిక రచనాభాష/ ప్రమాణభాష రూపుదిద్దుకొంది. ఈ ఆధునిక రచనాభాషకు ఒక మంచి వ్యాకరణమూ, ఒక మంచి నిఘంటువూ రావలసిన అవసరం ఎంతో ఉంది. అట్లాగే భాషా పరిణామాన్ని నిరూపించే వ్యాకరణాలూ, నిఘంటువులూ రావాలి.

భాషా ప్రాధాన్యం మనకు తెలుసు. అయినా భాషా ప్రయోగంలో మనం తగినంత శ్రద్ధ చూపించడం లేదు. ఈ అశ్రద్ధ రాయడంలోనూ ఉంది. సలక్షణ మయిన భాషను నిరూపించడంలోనూ ఉంది. ఒక ఇంగ్లీషు మాటను రాసేటప్పుడు ఆ మాట వర్ణక్రమం (స్పెల్లింగు)లోనూ, ఔచిత్యవంతమయిన ప్రయోగంలోనూ ఎంతో జాగ్రత్తగా ఉంటాం. సంస్కృతమయినా, హిందీ అయినా మరే ఇతర భాష అయినా అంతే. మాతృభాషను వాడడంలో మనకు కొంత నిర్లక్ష్యం ఉందనడంలో సందేహం లేదు. దుకాణాల పేర్ల బోర్డులు కానీ, గోడలమీద రాసిన నినాదాలు, అడ్వర్టయిజుమెంట్లుగాని, పోస్టర్లుకాని, కరపత్రాలు కాని చూసినప్పుడు ఈ విషయం అర్థమవుతుంది. ఇప్పుడు కొంత మెరుగుదల కనిపిస్తున్నా ఇంకా ఎంతో మార్పు రావలసిన అవసరం ఉంది. ఇంతమంది తెలుగు వారిలో ఆధునిక రచనాభాషను సలక్షణంగా వాడగలిగిన వారి సంఖ్య పరిమితమే. మన ఉపన్యాసాలు కూడా అటు గ్రాంథికమూ, ఇటు వ్యావహారికమూ కాని సంకర భాషలో ఉంటాయి. ప్రతి తెలుగు వాడూ చక్కని తెలుగు మాట్లాడగల, రాయగల సామర్థ్యాన్ని సాధించాలి. సర్వ సామర్థ్యాలకూ మూలం భాషా సామర్థ్యం. మన పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ భాషా బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ భాషను విషయంగా తీసుకుంటే ఎక్కువ మార్కులు వస్తాయి అన్న దృష్టితో మనం వ్యవహరించడం దురదృష్టకరం. ఏ భాషను నేర్చుకోవడమూ దోషం కాదు. కాని మాతృభాషను వదిలిపెట్టడం సరికాదు.

పాఠశాలల్లో భాషా బోధనకు ఎక్కువ సమయం వినియోగించాలి. భాషా బోధనలో అధ్యాపకులకు మంచి శిక్షణ ఇవ్వాలి, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఏ అధ్యాపకుడయినా భాషను బోధించవచ్చునన్న అభిప్రాయాన్ని మార్చుకోవాలి. ప్రాథమిక పాఠశాలల్లోనే ఎక్కువ సామర్థ్యం ఉన్న, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అవసరం ఉంటుంది. ఈ ఉపాధ్యాయులను ప్రోత్సహించవలసిన అవసరం చాలా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా భాషా బోధనలో జరుగుతున్న పరిశోధనల ఫలితాలను ఎప్పటికప్పుడు వీరికి అందించవలసిన అవసరం ఉంది. పత్రికలు సమాచారాన్ని అందించడమే కాక ప్రజల భాషా సామర్థ్యాలను పెంచగలవు కూడా. అందువల్ల

పత్రికలు తాము అందించే భాష విషయంలో తగినంత జాగ్రత్త వహించాలి.

'వార్త'లో 'మన భాష' శీర్షికను ప్రారంభించినప్పుడు మన మాటల వర్ణక్రమమూ, పదనిర్మాణమూ గురించి చెప్పాలనుకున్నాను. పద నిర్మాణంతో పాటు ఆ పదాల అర్థచ్ఛాయలూ, వాడుకా కూడా కొంతవరకు తెలిపే ప్రయత్నం చేశాను. కొంత చమత్కారమూ, హాస్యమూ, కథన ధోరణీ ఉంటే తప్ప సామాన్య పాఠకులకు ఆకర్షణీయంగా ఉండదన్న అభిప్రాయం ఒకటి ఉంది. కాని వ్యక్తిగతంగానూ, పత్రికాముఖంగానూ ఉత్తరాలు రాసి చాలామంది పాఠకులు ప్రోత్సహించారు. భాషను గురించి ఎంతచెప్పినా తరిగేదికాదు. చదువుతున్న కొద్దీ, ఆలోచిస్తున్న కొద్దీ ఎన్నో కొత్త విషయాలు స్ఫురిస్తుంటాయి. పాత విషయాలను మళ్ళీ గుర్తు చేసుకోవడం, కొత్త వాటిని గురించి ఆలోచించడం నిరంతరమూ జరగవలసిందే. మన అభిప్రాయాలను నలుగురితోనూ పంచుకోవడానికి పత్రికలు బాగా ఉపయోగ పడతాయి.

'వార్త'లో 'మనభాష'కు స్థానం కల్పించి నూరు వారాలపాటు కొనసాగించిన 'వార్త' యాజమాన్యానికీ, సంపాదకులు శ్రీ కె.రామచంద్రమూర్తి గారికీ కృతజ్ఞతలు. బద్ధకించకుండా ప్రోత్సహించిన కృష్ణకూ, గుడిపాటికీ కృతజ్ఞతలు చెప్పాలి.

'మనభాష' పుస్తకం రూపంలో రావాలని మిత్రులూ, విద్యార్థులూ, ముఖ్యంగా అధ్యాపకులు చాలామంది కోరిక వెలిబుచ్చారు. మీడియాహౌస్ పబ్లికేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ గోవిందరాజు చక్రధర్ దీనికి పుస్తకరూపం ఇచ్చారు. భాషా సాహిత్యవేత్త, గురుతుల్యులు డా॥ బూదరాజు రాధాకృష్ణగారు అభిమానంతో 'పరిచయం' అందించారు. వారికి నా హార్దిక కృతజ్ఞతలు.

నా రచనావ్యాసంగానికి నిరంతరం ప్రోత్సాహం ఇచ్చే మిత్రులు డా॥ కాకాని చక్రపాణిగారు, ఆచార్య ఏ.ఉషాదేవిగారు, డా॥ కె.లక్ష్మీనారాయణశర్మగారు, నా అర్ధాంగి డా॥ రాజ్యలక్ష్మి, పిల్లలు హిమ, పావన్‌లు.

'వార్త'లో ధారావాహికంగా వస్తున్నప్పుడు ప్రోత్సహించిన అసంఖ్యాక విద్యార్థి మిత్రులూ, అధ్యాపక మిత్రులూ, సహృదయ పాఠకులూ అందరికీ కృతజ్ఞతలు. భాషాజ్ఞానానికి ఈ రచన ఏమాత్రం తోడ్పడినా కృతార్థుణ్ణి.

మీడియా హౌస్ పబ్లికేషన్స్ ప్రచురణలు

			రూ.
1.	**జర్నలిస్టులకోసం**	గోవిందరాజు చక్రధర్	70
2.	**అనువదించడం ఎలా?**	గోవిందరాజు చక్రధర్	90
3.	**ప్రచారం పొందడం ఎలా?**	గోవిందరాజు చక్రధర్	70
4.	**వ్యాసప్రభ**	డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వర రావు	150
5.	**చింతన**	డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వర రావు	50
6.	**చిరస్మరణీయులు**	డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వర రావు	50
7.	**విన్నంత కన్నంత**	బూదరాజు రాధాకృష్ణ	100
8.	**మంచి జర్నలిస్టు కావాలంటే**	బూదరాజు రాధాకృష్ణ	75
9.	**సొంత కథ**	రాంభట్ల కృష్ణమూర్తి	80
10.	**మన భాష**	డాక్టర్ డి.చంద్రశేఖర రెడ్డి	100
11.	**సంహిత** (సాహిత్య వ్యాసాలు)	డాక్టర్ డి.చంద్రశేఖర రెడ్డి	100
12.	**బలవంతులు** (అనువాద కవితలు)	డాక్టర్ డి.చంద్రశేఖర రెడ్డి	30
13.	**పతిత పావని, థ్రిల్లింత**	కాకాని చక్రపాణి (ఒక్కో సంపుటి) కథల సంకలనాలు	50
14.	**ది ఘోస్ట్** (నవల)	కాకాని చక్రపాణి, గోవిందరాజు చక్రధర్	60
15.	**గోరంతదీపం** (నవల)	కాకాని చక్రపాణి, గోవిందరాజు చక్రధర్	30
16.	**Damodaram Sanjivayya and his times**	Dr. G.Venkat Rajam	450

ప్రతులకు

Media House Publications

1-9-289/4, Behind Post Office, Vidyanagar,

Hyderabad - 500 044.

&: 760 7307

ఇది వచనయుగం

మాతృభాష మాట్లాడడంలో ఎవరికీ కష్టం ఉండదు. ప్రతి వ్యక్తీ తన సామాజిక పరిధిలో భాషను తన అవసరాలకు అనుగుణంగా ఉపయోగించగలడు. కాని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో భాషను అందరూ ఒకేవిధంగా ప్రయోగించలేరు. మామూలుగా బాగా మాట్లాడే వ్యక్తి వేదికనెక్కి మాట్లాడ వలసివస్తే నోటమాటరాకపోవచ్చు. ఇటువంటి పరిస్థితికి సభాకంపం ఒక కారణమయితే, తను సరిగా మాట్లాడుతున్నాడో లేదోనన్న అనుమానం మరో కారణం. మాట్లాడడంలో ఏ సమస్యా లేనివారికి రాసేటప్పుడు సమస్యలు వస్తాయి. రాసేభాషకూ మాట్లాడే భాషకూ తేడా ఉండడమే దీనికి కారణం. ప్రతిభాషలోనూ ఈ తేడా ఉంటుంది.

తల్లిదండ్రులనుండీ, పరిసరాలనుండీ పిల్లలు భాష మాట్లాడడం సహజంగా నేర్చుకుంటారు. రాయడం ఇలా అప్రయత్నంగా వచ్చేది కాదు. ప్రయత్నించి నేర్చుకోవాలి. ప్రయత్నించి నేర్చుకొనే ఏ విషయమయినా ఎంత నేర్చుకుంటామన్నది నేర్చుకొనే వ్యక్తి అవసరాన్నిబట్టి, సామర్థ్యాన్నిబట్టి ఉంటుంది. పూర్వం చదువుకున్న వాళ్ళు అంటే గురువుద్వారా ఏదో ఒక శాస్త్రాన్ని అధ్యయనం చేసినవాళ్ళు. వాళ్ళకు రాయడమూ, చదవడమూ రాకపోయినా పండితులే. కాని ఇప్పుడు చదువుకున్నవాళ్ళు అంటే రాయడమూ, చదవడమూ వచ్చినవాళ్ళని అర్థం. సంతకం పెట్టడం వస్తే అక్షరాస్యులయిపోయే కాలంకదా ఇది. అందువల్ల రాతకు చాలా ప్రాధాన్యం ఉంది.

ప్రాచీన కాలంలో విద్యాభ్యాసం అంతా మౌఖికంగా జరిగేది. శాస్త్రం తేలికగా కంఠస్థం కావాలంటే పద్యరూపంలో ఉండాలి. అందువల్ల శాస్త్రరచన కూడా పద్యంలోనే జరిగేది. బహుశా ఆ రోజుల్లో పత్రికలుండి ఉంటే అవికూడా పద్యరూపంలో వచ్చి ఉండేవేమో. శాస్త్రవేత్తలు కూడా ఛందస్సు నేర్చుకుని ఛందోబద్ధంగా శాస్త్రరచనలు చేశారు. ముద్రణ లేదు కాబట్టి పుస్తకాలు అందుబాటులో ఉండేవికాదు. చదువుకొనేవాళ్ళ సంఖ్య కూడా చాలా పరిమితంగా ఉండేది. ఇప్పుడట్లాకాదు కదా. ఇది సార్వజనీన విద్య. అందరూ చదువుకోవాలి. వివిధ భాషల్లో కోట్ల గ్రంథాలు ప్రచురితమై ప్రపంచమంతటా వ్యాప్తిలో ఉన్నాయి. రకరకాల గ్రంథాలతోపాటు అసంఖ్యాకంగా పత్రికలూ వ్యాప్తిలో ఉన్నాయి. చదివే విషయ బాహుళ్యం వల్ల చదివిందంతా కంఠస్థం చేయడం సాధ్యంకాదు. అందువల్ల పద్యంలోనే రచన చేయవలసిన అవసరం పోయింది.

ఆనాడు చదువుకున్న ప్రతి వ్యక్తికీ పద్యరచన తెలుసుకాబట్టి కవిత్వంతో పాటు అన్ని విషయాలు పద్యంలో ఉండేవి. గద్యం కూడా ఒక సాహిత్య ప్రక్రియగానే ప్రధానంగా వాడుకలో ఉంది. తెలుగుకవులు పద్యరచనలో ఎన్నో నియమాలు పెట్టుకున్నారు, పద్యం ఎంతక్లిష్టంగా ఉంటే అంత గొప్ప. కందం రాసినవాడే కవి అన్న నానుడి అందుకే ఏర్పడింది. కంద పద్యానికి నియమాలు ఎక్కువ. కవులు భాషతో ఆటలాడుకున్నారు. పద్యంలో కవిత్వం ఉన్నాలేకపోయినా అందులో ఉండే లయవల్ల అందంగా ఉంటుంది. వినేవాడికి అందులో ఏదో గుణం కనిపించక పోదు. వచనం అట్లాకాదు. వచనం రాసి మెప్పించడం కష్టం. అందుకే 'గద్యం కవీనాం నికషం వదంతి' అనే నానుడి ఏర్పడింది.

ఇది వచన యుగం. పద్యం కవిత్వానికే పరిమితమయింది. కవిత్వం కూడా ఛందోనియ

మాల్ని విడిచిపెట్టి వచన రూపం తీసుకున్న కాలం. అందువల్ల నేటి అవసరం వచనరచన. పుస్తకాలూ, పత్రికలూ విస్తారంగా పెరిగాయి. కాబట్టి రాయవలసిన అవసరమూ, రాసేవాళ్ళ అవసరమూ కూడా పెరిగింది.

తెలుగులో వెయ్యేళ్ళ లిఖిత సాహిత్యం ఉంది. వెయ్యేళ్ళ కింద స్థిరపడిన రచనాభాష ఎటువంటి అవాంతరాలూ లేకుండా ఈ శతాబ్దం ప్రారంభందాకా కొనసాగింది. ఛందోబద్ధమైన పద్యరచన నేటికీ కొనసాగుతూనే ఉంది. ఈ శైలి ఆధునిక అవసరాలకు సరిపోదనే అభిప్రాయం తో గత శతాబ్దాంతంలో వ్యావహారిక భాషోద్యమం ప్రారంభమయింది. ప్రస్తుతం గ్రాంథికభాషలో వచన రచన చేసేవాళ్ళను వేళ్ళమీద లెక్కించవచ్చు. ఆధునిక రచనాభాష ఈ వందేళ్ళలోనూ అభివృద్ధి చెందింది.

పూర్వం సంస్కృతం విద్యామాధ్యమంగా ఉండడంవల్లా, తెలుగులో సాహిత్యరచన చాలా వరకు సంస్కృత సాహిత్యం మీద ఆధారపడడంవల్లా వేలకొద్దీ సంస్కృత పదాలు తెలుగులోకి వచ్చి చేరాయి. పూర్వం దక్షిణాపథం అంతా ఒకేపాలనలో ఉండడంవల్ల కొన్ని ప్రాకృత పదాలు వచ్చిచేరాయి. మధ్యయుగాలలో కొన్ని తమిళ, కన్నడ పదాలు చేరాయి. పదమూడో శతాబ్దం నుండి ఉర్దూ, అరబిక్, పర్షియన్ పదాలూ వచ్చి, పోర్చుగీసు, ఫ్రెంచి, ఇంగ్లీషు పదాలు చేరాయి. ఈ ఆధునిక కాలంలో శాస్త్రరచనలో పరిభాషను కల్పించుకోవడంలో మనం ఇంకా సంస్కృతం మీదే ఆధారపడి ఉన్నాం. అట్లాగే ఇంగ్లీషు నుండి కూడా యథేచ్ఛగా పదాలు అరువుతెచ్చు కుంటున్నాం.

ఇప్పుడు తెలుగులో రాస్తున్న వాళ్ళు చాలామంది ముఖ్యంగా పత్రికారచయితలు కొన్ని సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నది. గత వెయ్యేళ్ళ గ్రాంథిక భాషా ప్రభావం నుండి బయట పడడం ఒక సమస్య. ఇతర భాషల నుండి అరువుతెచ్చుకున్న, తెచ్చుకుంటున్న మాటల్ని తెలుగు లో రాసేపద్ధతి రెండో సమస్య. అవసరమయిన కొత్త పదాల్ని కల్పించుకోవడం ఎలా అన్నది మూడో సమస్య. తెలుగు రచయితలకు తెలుగుభాషా సంప్రదాయంతోపాటు, కొంత సంస్కృత భాషా సంప్రదాయం కూడా తెలిసి ఉండాలి. సంస్కృత పదాలు, పదబంధాలు విస్తృతంగా వాడతారు కాబట్టి సంస్కృత పదనిర్మాణం, సంధి, సమాస నిర్మాణాలకు సంబంధించిన మౌలిక పరిజ్ఞానం తెలుగురచయితకు అదనపు భారం. దీనితోపాటు ఆధునిక రచనాభాషా సంప్రదా యాన్ని తెలుసుకోవడానికి అవసరమయిన సామగ్రి కూడా అంతంతమాత్రమే. వాళ్ళు ఎక్కువగా తాము చదివిన జ్ఞాపకంమీద తమ వివేచనాశక్తి మీదే ఆధారపడవలసి వస్తుంది. పొరపాట్లూ దొర్లుతూ ఉంటాయి. అందువల్ల ఆధునిక రచనాభాషకు ఒక నిర్దుష్ట సంప్రదాయం ఏర్పడ వలసిన అవసరం ఉంది.

P

రాతలో దొర్లే పొరపాట్లు

చదవడమూ, రాయడమూ చదువుకున్నవాళ్ళ పని. మాట్లాడేటప్పుడు ఎదుటివాళ్ళకు అర్థ మయితే చాలు కాబట్టి అంతవరకూ జాగ్రత్తపడతాం. మనం మాట్లాడిన విషయంలో కొంచెం అటూఇటూ అయినా ఎదుటివాడు అర్థం చేసుకోగలుగుతాడు. మరీ అపార్థం కలిగేటట్లుంటే వెంటనే మనమే సరిచేసుకుంటాం. కానీ రాసేటప్పుడు అటువంటి అవకాశం ఉండదు కాబట్టి చాలా జాగ్రత్తగా ఉంటాం. అయితే మాట్లాడేటప్పుడు లేని సమస్యలు కొన్ని రాసేటప్పుడు ఏర్పడుతూ ఉంటాయి. మనం సరిగ్గానే రాస్తున్నామా అని చాలాసార్లు అనుమానం వస్తూ ఉంటుంది. ఈ అనుమానంవల్ల పొరపాట్లు కూడా దొర్లుతూ ఉంటాయి.

'ఋ', 'ౠ'లు తెలుగు మాటల్లో ఉండవు. వీటి ఉచ్చారణ 'రి', 'రీ', 'రు', 'రూ'లతో సమానంగా ఉంటుంది. అందువల్ల సంస్కృత పదాలను ఉచ్చరించేటప్పుడు ఈ రెండు రకాల ఉచ్చారణా కనిపిస్తుంది. ఉదాహరణకు 'కృష్ణ'ను కొంత మంది 'క్రిష్ణ' అనీ, కొంతమంది 'క్రుష్ణ' అనీ ఉచ్చరిస్తారు. 'ఋ'తో మొదలయ్యే మాటలను 'రు'తో రాయడం సంప్రదాయంగా కూడా మారిపోయింది. 'ఋణం', 'ఋతువు'లను 'రుణం', 'రుతువు' అని రాస్తున్నారు. తెలుగులో 'ఋ' లేదు కాబట్టి పరవాలేదు మార్చుకున్నాం అనుకోవచ్చు. తెలుగు మాటల్లో 'ఋ' రాసినప్పుడే సమస్య వస్తుంది.

'మంత్రి పదవి పోవడంతో ఆయన ఎంతో కృంగిపోయారు' – వంటి వాక్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 'భూమిలోకి కృంగిపోయింది', 'కృంగి, కృశించిపోయారు' వంటివీ కనిపిస్తాయి. 'కృశించి'లోని 'ఋ' ప్రభావమేమో కృంగడానికి. 'క్రుంగు' అనేది తెలుగుమాట. తెలుగు మాటల్లో 'ఋ' ఉండకూడదు కదా. 'క్రుంగు'లో రకారంపోయి 'కుంగు' అవుతుంది. 'కుంగింది', 'కుంగి పోయారు' అని రాయవచ్చు. 'కుంగడం' తప్పనుకొని దాన్ని 'కృంగడం' చేశారు. ఈ పద్ధతే కొన సాగితే 'తుంచడం', 'తృంచడం' కావచ్చు. 'కుక్కడం', 'కృక్కడం' కావచ్చు. 'తుళ్ళిపడు', 'తృళ్ళి పడు' కావచ్చు.

తెలుగు మాటల్లోనూ సంస్కృతపదాల్లోనూ 'ఋ' 'రు'లను ఒకదాని బదులు ఒకటి రాయడం అలవాటయిపోతూ ఉంది. 'తృటిలో తప్పిపోయిన రైలు ప్రమాదం' అని రాస్తున్నారు. 'త్రుటి' అన్నది సరయిన మాట. తామర రేకులో తీక్షణమయిన సూది దిగడానికి పట్టేకాలం అని అర్థం. ఒక లఘువును ఉచ్చరించడానికి పట్టే కాలంలో నాలుగోవంతు కాలం అని కూడా అంటారు. కనురెప్పపాటు, కన్నుమూసి తెరిచేంత తక్కువ సమయంలో అన్న అర్థంలో ఈ మాటను వాడుతున్నాం. ఇది తెలుగుమాట కాదు. అందుకే 'ర'కారంపోయి 'తుటి' అని కాదు, 'త్రుటి' అనే ఉంటుంది.

'రాజకీయ నాయకులు పదవులకోసం ఆతృతతో ఎదురు చూస్తున్నారు' వంటి వాక్యాలూ కనబడతాయి. ఆత్రం అంటే 'తొందర', 'త్వర' అనీ, 'విపత్తు' అనీ అర్థం. 'ఆత్రపడు' అంటే 'త్వరపడు', 'కళవళపడు' అని అర్థం. 'ఆతురపడు' అన్నా అదే అర్థం. సంస్కృతంలో 'ఆతురమ్', 'విద్యాతురాణాం న సుఖం న నిద్రా' అంటారు. 'ఆతురుడు' అంటే తొందరపడేవాడు. 'వ్యాధి గ్రస్తుడు', 'పీడితుడు' అని కూడా అర్థాలున్నాయి. ఆతురత, ఆత్రుత అని రాయవచ్చు. ఆతృత

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=614